# శ్రీ సాయి చరిత్ర దర్శన్

(నిత్యపారాయణ గ్రంథం)



మరాఠీ మూలం

**శ్రీ మోహన్ జగన్నాథ్ యాదవ్**

ప్రజా సంబంధాల అధికారి,

శ్రీసాయిబాబా సంస్థాన్, శిరిడి వారి ప్రామాణిక రచన

తెలుగు అనువాదం

**టి. శైలజ**

ఎమెస్కో

# విషయసూచిక

## మొదటిరోజు పారాయణం


| | | |
|---|---|---|
| 1. | మంగళాచరణం | 11 |
| 2. | కథాప్రయోజనం | 14 |
| 3. | గ్రంథ ప్రయోజనం – అనుమతి | 17 |
| 4. | సాయి సమర్థుని అవతరణం | 21 |
| 5. | సాయి పునః ప్రకటీకరణం | 26 |
| 6. | రామజన్మ ఉత్సవం – కథలు | 31 |
| 7. | వివిధ కథానిరూపణం | 35 |
| 8. | నరజన్మ మహిమ – భిక్షాన్న సేవనం – బాయిజాబాయి భక్తి – తాత్యా, మహల్సాపతి మసీదు శయనం | 40 |


## రెండవరోజు పారాయణం


| | | |
|---|---|---|
| 9. | ఆజ్ఞా – అవజ్ఞా – విఘ్న – భైక్ష్యవృత్తి – పంచసూనాదిపాతక క్షాళన – తర్ఖడ్ కథానిరూపణ | 44 |
| 10. | శ్రీ సాయి సమర్థుని మహిమ | 48 |
| 11. | శ్రీ సాయి మహిమ – వర్ణన | 52 |
| 12. | శ్రీ సంత్ ఘోలప్ – రామదర్శనం | 56 |
| 13. | భీమాజీ క్షయ నివారణ | 60 |
| 14. | సాయిబాబా – రతన్‌జీల సమాగమం | 65 |
| 15. | చోల్కరు చక్కెర ఆఖ్యానం | 70 |
| 16. | బ్రహ్మజ్ఞాన కథనం – 1 | 74 |

## మూడవరోజు పారాయణం


| | | |
|---|---|---|
| 17. | బ్రహ్మజ్ఞాన కథనం – 2 | 79 |
| 18. | మదనుగ్రహం – 1 | 83 |
| 19. | మదనుగ్రహం – 2 | 87 |
| 20. | ఈశావాస్య – భావార్థ బోధన | 92 |
| 21. | అనుగ్రహ కరణం | 95 |
| 22. | అపమృత్యు నివారణ | 99 |
| 23. | గురుభక్తి లీలావర్ణనం | 105 |


## నాల్గవరోజు పారాయణం


| | | |
|---|---|---|
| 24. | వినోద విలాసం | 110 |
| 25. | భక్తాభీష్ట సంపాదన | 114 |
| 26. | అపస్మార – ఆత్మహత్యానివారణం<br>నిజగురుపద స్థిరీకరణం | 118 |
| 27. | దీక్ష – అనుగ్రహం – దానం | 123 |
| 28. | దృష్టాంతాల కథలు | 128 |
| 29. | స్వప్న – కథాకథనం | 134 |
| 30. | మొక్కుల కథాకథనం | 139 |
| 31. | దర్శన మహిమ | 143 |


## అయిదవ రోజు పారాయణం


| | | |
|---|---|---|
| 32. | గురు మహిమ వర్ణనం | 148 |
| 33. | ఊదీ ప్రభావం | 154 |
| 34. | ఊదీ మహిమ | 162 |
| 35. | చికిత్సాఖండనం – విభూతి మండనం | 167 |
| 36. | సాయి సర్వజ్ఞత – ఆశీర్వాద సాఫల్యం | 172 |
| 37. | చావడి ఉత్సవవర్ణనం | 176 |

## ఆరవ రోజు పారాయణం


| | | |
|---|---|---|
| 38. | వంటపాత్ర దర్శనం | 182 |
| 39. | గీతా విశిష్ట శ్లోక అర్థ నివేదన - సమాధి మందిర నిర్మాణం | 187 |
| 40. | ఉద్యాపన కథాకథనం | 192 |
| 41. | సాయికృపా అనుగ్రహ దానం | 197 |
| 42. | శ్రీ సాయినాథుని నిర్యాణం - 1 | 202 |
| 43. | శ్రీ సాయినాథుని నిర్యాణం - 2 | 208 |
| 44. | శ్రీ సాయినాథుని నిర్యాణం - 3 | 212 |
| 45. | శ్రీ గురుచరణ మహిమ | 218 |


## ఏడవ రోజు పారాయణం


| | | |
|---|---|---|
| 46. | కాశీ - గయాగమనం - అజాజన్మ కథనం | 222 |
| 47. | శ్రీసాయి ముఖశ్రుత కథాకథనం | 227 |
| 48. | సశంక భక్తుల అనుగ్రహ కరణం | 232 |
| 49. | సాధు పరీక్ష - మనోనిగ్రహం | 237 |
| 50. | అజ్ఞాన నిరసనం | 242 |
| 51. | భక్తత్రయ వృత్త కథనం | 246 |
| 52. | శ్రీ సద్గురు మాహాత్మ్యం - శ్రీ సాయిచరిత్ర దర్శన్ ఫలశ్రుతి గ్రంథకారుని ప్రసాద యాచన | 252 |
| 53. | అవతరణిక | 255 |
| | శ్రీ సాయిబాబా శిక్షణ | 269 |
| | శ్రీ సాయిబాబా ముఖతః వెలువడిన వాక్కులు | 271 |

## అధ్యాయం-1

# మొదటిరోజు పారాయణం

# మంగళాచరణం

**శ్రీ** సాయినాథుని ఆశీర్వాదంతో గోవిందరఘునాథ దాభోల్కరు (హేమాడ్‌పంత్) శ్రీ సాయి సచ్చరిత్ర ప్రథమ అధ్యాయంలో ప్రప్రథమంగా శ్రీ గణేశుని స్తుతిస్తూ శ్రీ సరస్వతీదేవికి, శ్రీ గురుమహారాజుకి, కులదేవతకు, సీతారాములు మున్నగు దేవతలకు ప్రణామాలర్పిస్తూ ఆఖరుగా సద్గురు శ్రీసాయినాథునికి నమస్కరిస్తూ అధ్యాయాలను ప్రారంభించాడు.

శ్రీ గణేశుడు, సరస్వతీదేవుల ప్రార్థన చేసిన తరువాత, హేమాడ్‌పంత్ సాయిభక్తులకు శ్రీ సాయినాథుడే గణేశుడు, సరస్వతీదేవి అనీ, బాబాయే పూర్ణబ్రహ్మ అనీ, సకలదేవతలూ సాయి స్వరూపంలోనే ఉన్నారని, స్వయం ప్రకాశకుడైన సాయి – భక్తులకు బ్రహ్మ విష్ణు మహేశ్వరులని చెప్పాడు. వీరందరికీ నమస్కరించిన తరువాత హేమాడ్‌పంత్ తన పూర్వికులకు, మూలపురుషులకు సగోత్రికులకు, సంత్ జ్ఞానేశ్వర్, సోపానుదేవ్, ముక్తాబాయి, తుకారామ్ మొదలైన వారందరికీ వారి ఆశీర్వాదం కోసం నమస్కరించాడు. పెద్దల ఆశీర్వాదం పొందడం మన సంప్రదాయం కాబట్టి, అందరికీ నమస్కరించిన తరువాత హేమాడ్‌పంత్ ప్రతి సాయిభక్తుడూ సాయినాథుని రూపం అన్న భావనతో సాయి భక్తులందరికీ నమస్కారాలు తెలిపాడు.

వీరందరికీ నమస్కరించిన తరువాత హేమాడ్‌పంత్ తన పితృదేవతల ఆశీర్వాదం కోసం తన తాతయైన సదాశివునకు, తండ్రిరఘునాథరావ్‌కు, చిన్న తనమందే స్వర్గస్థురాలైన తల్లికి, చిన్నతనం నుండి పెంచి పెద్దచేసిన మేనత్తకు, తన పెద్దనాన్నగారితో పాటు శ్రోతలందరికీ నమస్కరిస్తూ, శ్రోతలందరినీ ఏకాగ్రచిత్తంతో వినమని ప్రార్థించాడు. బుద్ధికి శక్తిని ప్రసాదించే సద్గురువును స్మరిస్తూ, నమస్కరిస్తూ హేమాడ్‌పంత్ గోదావరీతీరంలో